## కళ్యాణ మండపం !

దేదీప్యమానంగా వెలుగుతున్న విద్యుద్దీపాలతో, రంగు రంగుల చీరల్లో వున్న ఆడవారి హడావుడితో సందడిగా వుంది. మండపంలో వధూవరులు, వివాహ వ్యవహారానికి పురోహితుడూ, ఆ వేడుకని అతిమక్కువగా, ఆత్రుతగా ఒకరి తలని ఒకరు తప్పించుకుంటూ చూస్తున్న ముత్తయిదువలతో చుట్టూ కోలాహలంగా వుంది.

పెళ్ళి పీటలమీద సత్యం. పెళ్ళికొడుకు అలంకారంలో అందంగా వున్నాడు. అతని ప్రక్కగా నవ వధువుగా కళకళలాడుతూ, సిగ్గుదొంతరల మధ్య అలవోకగా అందరినీ చూస్తూ తల వంచుకుని కూర్చుని వుంది పద్మ.

వూహించుకోలేను. అది నా వల్లకాదు. నువ్వు 'వూఁ' అను. ఈ వూరు వదిలి వెళ్ళిపోదాం. ఎక్కడికైనా వెళ్ళి హాయిగా బ్రతుకుదాం. అంతే కాని నన్ను అపార్థం చేసుకోకు!" ఆవేశంగా మాట్లాడాడు సత్యం.

# వంచన



'స్వప్న'

వచ్చిన స్నేహితుల సైగలు. చిరుమందహాసాల సమన్వయాన్ని. ఛలోక్తుల కార్యక్రమాన్ని చూస్తున్న సత్యం ధ్యాస వేరేగా వుంది. అతని హృదయం భారంగా వుంది. మస్తిష్కం మొద్దుబారింది. ఎదురుగా అతనికి దగ్గరలో తల్లి ప్రక్కగా కూర్చున్న చిత్ర చెక్కిన శిల్పంలా కన్పిస్తూంది.

ఆలోచనలు కెరటాల్లా ఎగురుతూ అతన్ని వెనకటిరోజుల్లోకి లాక్కెళ్ళాయి.

* * *

"చిత్రా! ఏమిటా మౌనం? మాట్లాడవా?" దుర్గగుడి ఘాట్ రోడ్ లో ఓ ప్రక్కగా నిల్చుని వున్నారు ఇద్దరు. అప్పటికి వాళ్ళిద్దరూ వచ్చి అరగంటపైగా గడిచిపోయింది.

ఆ మౌనం భరించడం సత్యానికి ప్రాణసంకటంగా వుంది. మళ్ళీ ప్రశ్నించాడు.

అతనివైపు తిరిగింది చిత్ర. ఆమె చెంపలు కన్నీళ్ళతో తడిసి వున్నాయి. కర్చీఫ్ తో తుడుచుకుంటూ "బాబ్జీ! ఏం మాట్లాడను? కట్టుకున్న ఆశాసౌధాలు కూలిపోయాయి. పెంచుకున్న ప్రేమ. పంచుకున్న ఆనందం ఎవరి సొంతమో అవుతుంటే మాటలెలా వస్తాయి?" అంది గొంతుకి ఏదో అడ్డంపడినట్లుగా మాట్లాడుతూ.

"చిత్రా! అలా అనకు! నేనా పెళ్ళికి అంగీకరించను. నేను నిన్నే చేసుకుంటాను. మరొక స్త్రీతో నా సాంసారిక జీవితం నేను

"బాబ్జీ! నువ్వు మరొకరితో వూహించుకోలేవు. నేను మరొకరితో జీవించలేను. కాని ఎక్కడికైనా వెళ్ళడం అనేది మన చేతకాని తనానికి నిదర్శనం. అందరి దృష్టిలో చులకన. ఆ జీవితం నాకొద్దు" అంది బాధగా.

"మరేం చేద్దాం?" ఆశగా అడిగాడు.

"నేనేం చెబితే అది చేస్తావా?" అతని కళ్ళల్లోకి సూటిగా చూస్తూ అడిగింది.

"తప్పకుండా! ఇక్కడినించి దూకుదామంటావా?"

"అంత ఖర్మ మనకేం? ఆనందంగా, హాయిగా బ్రతకాల్సిన మనం నిండు జీవితాల్ని నాశనం చేసుకోవడం నాకిష్టంలేదు."

"మరింకేంటి?" అసహనంగా అడిగాడు సత్యం.

"మీ వాళ్ళు చూసిన అమ్మాయిని పెళ్ళి

## సమస్యా పరిష్కారం

తల్లితోపాటు తన స్నేహితురాలు అరుణ బర్త్‌డేకి వచ్చిన కరుణకు చాలామంది పిప్పరమెంట్లు ఇస్తున్నారు. ఒకప్రక్క సంగీత కచేరీ సాగుతోంది. ఎవరిగొడవలో వారున్నారు. కరుణకు అలా పిప్పరమెంట్లు ఎక్కువగా లభించ డానికి కారణం, కరుణ అందరికీ తన కొచ్చిన నర్సరీ రైమ్స్ పాటల్లా పాడి వినిపిస్తోంది. అందరూ ముద్దుముద్దుగా అరుణ బర్త్‌డేకు లభించిన పిప్పరమెంట్లు కరుణకు పెడుతున్నారు.

ఊహించనన్ని పిప్పరమెంట్లు లభించటంతో, కరుణకు అవి దాచటం పెద్ద సమస్య అయిపోయింది.

కరుణ కాసేపు ఆహ్వానితులలో అటూ ఇటూ తిరిగి, ఓ పండు ముసలమ్మను ఎన్నుకుని "అమ్మమ్మా! ఇదిగో ఈ పిప్పరమెంట్ తినవా చూడాలని వుంది" అంది. నోరు తెరచి ఆ పండు ముసలి నవ్వి సంబరపడిపోతూ— "నా తల్లే!



నేనంటే ఎంత ప్రేమమ్మా! ఎవరమ్మాయివి నువ్వు తల్లీ?" అంది ఎత్తుకుని, ముద్దు పెడుతూ.

కరుణ వివరాలన్నీ చెప్పాక "నాకు పళ్ళు లేవు. నువ్వు తినమన్న పిప్పరమెంటు గంటసేపు నాన్చిగాని తినలేను తల్లీ!" అంది తన బాధ ఏమిటో చెప్పి.

"అయ్యో పాపం! అలాగా! అయితే— మా నాన్నమ్మలా నీకు పెట్టుడుపళ్ళులేవా?" అంది ఎంతో సానుభూతి ఉట్టిపడేలా కరుణ.

"లేదమ్మా! ఆ పెట్టుడు పళ్ళంటే నాకు అసహ్యం! ఒకసారి అవిచేయించుకున్నాను గాని, వాటిని వాడటం శాశ్వతంగా మానివేశాను!" అంది ఆ ముసలమ్మ.

"అయితే ఒక చిన్న హెల్ప్ చేయాలి. ఈ పిప్పరమెంట్లు ఈ పార్టీ అయ్యేవరకు ఇక్కడ మీ దగ్గరే ఉంచండి. వెళ్ళేటప్పుడు తీసుకుంటాను." అంది పిప్పరమెంట్లన్నీ ముసలమ్మ చేతుల్లో పోసి వెళుతూ.

—బీబీ జాన్

చేసేసుకో!" అంది తల దించుకుంటూ.

"చిత్రా!" అన్న అరుపు ఆ కొండల్లో ప్రతిధ్వనించింది. ఉలిక్కిపడింది చిత్ర. దూరంగా వెళుతున్న జనం ఓ క్షణం వెనుదిరిగి చూసి మరీ కదులుతున్నారు. అది గమనించిన చిత్ర "బాబ్జీ. ఏమిటా అరుపులు?" అని సత్యాన్ని కుదిపింది.

తన పొలికేకకి. తన ఆవేశానికి సిగ్గుపడ్డాడు. తమాయించుకుని. చిత్ర వేపు కోపంగా చూస్తూ "ఏమిటి? ఏమిటి నువ్వు చెపుతున్నది? నేను మా వాళ్ళు చూసే సంబంధానికి ఒప్పుకోవాలా?"

"అవును బాబ్జీ! నేను నువ్వు కోరినట్లు ఏ వూరూ రాలేను. నువ్వన్నట్లు ఇక్కడ్నించి దూకడానికి ఒప్పుకోను. అంతేకాదు మనిద్దరం పెళ్ళి చేసుకుంటే మన జీవితం దీపంలేని ఇల్లులా వుంటుంది. అయినా పైసా కట్నం ఇవ్వలేదు మా నాన్న. మరి మీ వాళ్ళు నీపై వచ్చే కట్నంమీద బోలెడంత ఆశలు పెట్టుకున్నారు. మీ నాన్న నీ కప్పగించిన అప్పులు తీరాలంటే. నన్ను చేసుకుంటే అవి తీరడం అనేది జరగదు. అందుకే ఆలోచించి చెబుతున్నాను. నన్ను మరిచిపొమ్మనడం లేదు. అది నీవల్లకాదిదే! అలా అని నన్నే చేసుకోమని. నిన్ను బాధల్లోకి లాగలేను. ప్లీజ్! బాబ్జీ నా మాట విను!" దీనంగా అర్థించింది చిత్ర.

"ఓహో! అఖిలభారత ఏకైక త్యాగమయి ఈవిడేనండీ! చెప్పు! ఎన్నయినా చెబుతావు. కాని నా వల్లకానిది ఒప్పించాలని తాపత్రయపడకు. నే వెళుతున్నా— నువ్వొస్తావా? ఉంటావా?"

"ప్లీజ్ బాబ్జీ! నా మాట వినవా? నేను చెప్పేది మన ఆనందంకోసమే!"

"ఏమిటి మన ఆనందం .... నువ్వు లేకుండా ఆనందమా— ఎలా వుంటుంది? కొత్తగా కనిపెట్టావా? ఓ క్షణం నిన్ను చూడకుండా, ఓ క్షణం నీతో మాట్లాడకుండా కాలాన్ని గడపలేని నేను జీవితాంతం నువ్వు లేకుండా గడపాలా? అది మనిద్దరికీ ఆనందమా?" రెట్టించాడు.

"బాబ్జీ! ఆఖరిసారిగా అర్థిస్తున్నాను. నా మీద ఏ మాత్రం ప్రేమ వున్నా, నేను జీవించి వుండాలంటే పెళ్ళికి ఒప్పుకో! నీకు రోజూ కనిపిస్తాను బాబ్జీ! ఇంటి ప్రక్క ఇల్లేగా. పెళ్ళయితే స్నేహం చేయవద్దని నేననను. నిష్కల్మషంగా వుంటే మనసుల్తో మాట్లాడుకోవచ్చు. చూపుల్తో పలకరించుకున్నా తప్పులేదు. బాబ్జీ! ప్లీజ్ నా కోసం ఒప్పుకోవా?" అంది చిత్ర సత్యం చేతిని తన చేతుల్లోకి తీసుకుని.

"చిత్రా! ఏమిటి నన్నెందుకింత ఇబ్బంది పెడతావ్?" బాధగా అడిగాడు.

"నో! ఇంకేం చెప్పకు. పద వెళదాం. మళ్ళీ మనం నీ వివాహ విషయం తేలిన తర్వాత కలుసుకుందాం" సత్యం నడుమీద చేయివేసి నడిపించింది చిత్ర.

చిత్ర. సత్యం ఒకే ఇంటిప్రక్క వాటాల్లోని యువతీ యువకులు. వారిద్దరి పరిచయం వయసు ఓ సంవత్సరం. వారిద్దరి ప్రేమ జీవితం వయసు అర్థ సంవత్సరం. ఈ ఆరెన్నెల్లలో ఎన్నో ఆనంద శిఖరాలూ. విహారస్థలాలూ విహరించారు. ఎన్నో వాగ్దానాలు చేసుకున్నారు. విడదీయని మమకారంతో ఓ అందమైన భావాన్ని. ఆనందమయమైన జీవితంకోసం ఏర్పరచుకున్నారు. ఇద్దరి తల్లిదండ్రులకీ ఈ విషయం చూచాయగా తెలిసింది.

సత్యం తండ్రి ఈ మధ్యనే మరణించాడు. పెళ్ళయిన అక్క. చదువుతున్న తమ్ముడు వున్నారు. తల్లి చిన్నప్పుడే చనిపోయింది. సత్యం తండ్రి ఓ గవర్నమెంటు ఆఫీసులో చేసేవాడు. దురభ్యాసాల వ్యసనాలతో, ఆడపిల్ల పెళ్ళిలో మితిమీరిన ఖర్చుతో అప్పులు బాగా చేసేసి వెళ్ళిపోయాడు. అతని ఆఫీసు తరఫున వచ్చిన కొద్దిపాటి డబ్బు ఆ అప్పుల్లో కొంచెం మాత్రమే తీర్చింది. సత్యం బి. ఏ. చదివాడు. లాల్ బ్రదర్స్ ఏజన్సీలో సేల్స్ సూపర్‌వైజర్‌గా చేస్తూ ఆరొందలు సంపాదిస్తున్నాడు. అవి ఇంటి ఖర్చుకే సరిపోతున్నాయి. అప్పులు తీరే అవకాశాలు కన్పించడం లేదు.

శ్రేయోభిలాషులైన అక్కా. బావలు పెళ్ళి చేసుకోమని. నీ బాధలు అన్నీ తీరుతాయని రెండు నెలలుగా చెబుతున్నారు. కొన్ని సంబంధాలు చూశారు. కాని సత్యం వాయిదా వేస్తూ వస్తున్నాడు. అతన్ని అక్క "బాబ్జీ" అని పిలుస్తుంది. వీళ్ళకి- సత్యానికి చిత్ర కుటుంబంతో వున్న పరిచయమూ. చిత్రతో చనువూ తెలుసు. ఓవేళ కొంపదీసి వీడు ఆమెను చేసుకుంటాడేమో అని భయంతో తమ్ముడ్ని హెచ్చరించింది అక్క రాజ్యం—

"ఒరేయ్ బాబ్జీ! 20 వేలు కట్నం- అమ్మాయి గుణవంతురాలు. చదువుంది. మర్యాద తెలిసిన కుటుంబం. ఒప్పుకోరా! నీ మేలు కోరే చెబుతున్నాం." అంటూ. వచ్చిన ప్రతిసారీ ఏదో సంబంధం చూసి వస్తూ, ఆఖరిగా విజయవాడలోనే చూసి అన్ని విధాలా బాగుంది అని తమ్ముడ్ని ఒప్పించడానికి వచ్చింది.

ఇక చిత్ర కుటుంబం....

చిత్ర తండ్రి ఓ మధ్యతరగతి కుటుంబీకుడు. బట్టల షాపులో గుమాస్తా గిరి-వచ్చే

నాలుగొందల జీతంలో ఇద్దరాడపిల్లలు. ఇద్దరు మగ పిల్లలు. భార్యతో లోటు లేని విధంగా అన్నట్టు సర్దుకుపోతూ జీవిస్తున్నాడు. సత్యం చిత్రల ప్రణయం తెలిసి క్షణమాత్రం ఆనందించాడు 'సత్యం చిత్రని చేసుకుంటే బాగుంటుంది. కాని కట్నం ఇరవై వేలు! అమ్మో! ఐదువేలయినా ఇవ్వలేని తండ్రిని నేను.' అనుకొని అందుకే వారిద్దరి ప్రణయాన్ని ఎక్కువగా సాగనియ్యవద్దని భార్యకి చెప్పాడు. ఆమె కూడ చిత్రకి నచ్చజెప్పింది. వినిపించుకుంది చిత్ర. అంతేకాని సత్యంతో పరిచయాన్ని తగ్గించలేదు తెంచుకోలేదు.

సాయంత్రం దుర్గగుడిపై లైట్లు డిమ్‌గా వెలుగుతున్నాయి. సాయంత్రపు వెలుగుతో కలసి.

చిత్ర ఓ బెంచిమీద కూర్చుని బాబ్జీ కోసం ఎదురు చూస్తోంది. ఉదయం ఇద్దరూ కలుసుకోవాలని చెప్పుకున్నారు. సత్యం ఆఫీసునించి ఇటే వస్తాడు—ఎప్పుడూ.

దూరంగా సత్యం వస్తూ కనిపించాడు. లేచి నిలుచుంది. దగ్గరికి రాగానే "హలో! కంగ్రాచ్యులేషన్స్ పెళ్ళికొడుకుగార్కి" అంది.

చురుగ్గా చూశాడు బాబ్జీ చిత్రవేపు.

"ఏమిటండీ విశేషాలు? అమ్మాయి ఎలా వుంది? కట్నం ఎంత? ఆమెకి తమరు నచ్చారా? ఏ చీర కట్టుకుంది? నగలు ఏం పెట్టుకుంది? తలొంచుకుందా, నిన్ను చూసిందా? నువ్వు ఆమెని ఎలా చూశావ్?" అన్నీ వరసగా అడిగేసింది.

"ఆ అన్నీ బాగున్నాయి. వచ్చేవారం పెళ్ళి" నిర్లిప్తంగా చెప్పాడు సత్యం.

"ఓ! హార్టీ కంగ్రాచ్యులేషన్స్! ఎంత గుడ్ న్యూస్! ఐతే ఈ రోజు పిక్చర్‌కి తీసుకెళతారన్న మాట దొరగారు!" అంది నవ్వుతూ.

ఇద్దరూ గుడి పైకి నడుస్తున్నారు. "చిత్రా నాకేదో భయంగా వుంది ఏమిటిది? ఎందుకిలా జరుగుతూంది. నేను ఆ అమ్మాయితో కాపరం చేయగలనా?"

"బాబ్జీ! నువ్వేం దిగులు పడకు! ఏ కోరికలేని మన ప్రేమ ఏ స్వార్థం లేనంత వరకు నిశ్చలంగా నడుస్తుంది. ఆ నమ్మకం నాకుంది. నువ్వు యింకేం ఆలోచించక హాయిగా కాలాన్ని గడిపెయ్. అప్పుడప్పుడు కలుస్తాం కదా. ఏ రోజు పెళ్ళి?"

"25న!" చెప్పాడు.

"ఇక వెళ్దాం! పెళ్ళికి వస్తా-హుందాగా. ఠీవిగా వున్న నిన్ను పెళ్ళికొడుకుగా వూహిస్తుంటే నా హృదయం ఆనందంతో ఎలా ఊగిసలాడుతోందో!" క్రిందికి దిగి చిత్రని రిక్షా ఎక్కించి తను నెమ్మదిగా నడుస్తున్నాడు.

• • •



అలా జరిగిన నిర్ణయం - ఈ రోజు తన పెళ్ళి-చిత్ర ఎదురుగా వుండి తన భర్త పెళ్ళి జరిపిస్తున్నట్లుగా వుంది సత్యానికి.

ఇంతలో పురోహితుడు మంగళ సూత్రం అందించాడు. ఉలిక్కిపడి దాన్ని అందుకున్నాడు. క్షణం తలెత్తి చిత్రవేపు చూడాలని ప్రయత్నించాడు. కానీ ఆమె కళ్ళల్లోకి చూడలేక లేచి ప్రక్కకి తిరిగి విద్య మెడలో మూడుముళ్ళు వేసేశాడు.

భజంత్రీల హోరు. అక్షింతల జోరు ముంచెత్తాయి.

ఆ మోతలు చిత్ర గుండెలపై సమ్మెట దెబ్బల్లా తగిలి ఆమెని యిక అక్కడ వుండ నివ్వలేదు. తమ్ముడ్ని తీసుకొని యింటికి వచ్చేసింది మంచంపై పడి ఎంతసేపో అలా ఏడుస్తూ నిదరపోయింది.

తాళికట్టి యిటు తిరిగిన సత్యానికి చిత్ర కనబడలేదు.

సత్యం పెళ్ళయి మూడు నెలలు కాల గర్భంలో గలిసిపోయాయి. అతను అత్తగారిల్లు అనీ, వదినగారిల్లు అనీ, ఆ వూరు



ఈ వూరు అంటూ బిజీగా భార్యతో గడిపే కాడు తప్పనిసరి పరిస్థితుల్లో.

ఈ మూడు నెలల్లో చిత్ర ఎన్నో రాత్రులు ఏడ్చింది. ఏడ్చి. ఏడ్చి, ఆఖరికి స్థిర నిశ్చయానికి వచ్చింది. తను ఇక ఈ వూళ్ళో వుండటం జరగని పని. ఆనందంగా సాగుతున్న సత్యం సాంసారిక జీవితాన్ని చూస్తూ తాను రంపపు కోత భరించలేదు. అందుకే వాళ్ళ అమ్మమ్మగారి వూరు వెళతానని తండ్రితో చెప్పింది. ఆయన సరే అని ఆరోజే తీసికెళ్ళి వదిలివచ్చాడు.

సత్యం అప్పులు సగం తీరాయి. 20 వేలు కట్నం తీసుకున్నా అన్ని అప్పులూ తీరకపోవడం సత్యానికి ఆశ్చర్యం కలిగించింది. కాని అక్కా, బావల ఖర్చు, చుట్టపక్కాల రాకపోకలు అన్నీ లెక్క చూపించి అప్పు ఇంకా పది చూపించారు. సత్యానికి బాధ ఎక్కువయింది. తన భవిష్యత్తు ఇంతే అనుకున్నాడు. చిత్రని చూడాలనిపిస్తోంది. భార్య విద్య అందగత్తే. అణకువ వున్న దానిలాగే వుంది. అయినా అతను ఆమెతో నిజమైన ఆనందం అనుభవించలేక పోతున్నాడు. ఆమెని ఆనందంగా వుంచాలని నటిస్తున్నాడు. చిత్ర లేకపోవడం మరింత దిగులయింది అతనికి.

పెళ్ళయి సంవత్సరం దాటింది. విద్య గర్భిణీ. పుట్టింటి వాళ్ళు వచ్చారు తీసి కెళ్ళడానికి. అప్పుడు ప్రారంభమయింది కథ.

సత్యం అప్పుల వాళ్ళ బాధని భరించలేక విద్య మెడలో నెక్లెస్ అమ్మేశాడు. ముందు ఇవ్వనని. అది తన సొంతమనీ. ఇంకా ఎన్నో అంది. ఆ మాటలకి సత్యం సిగ్గుతో. అవమానంతో సగం చచ్చిపోయాడు. ఆఖరికి బైటవాళ్ళ గోల భరించలేక. గత్యంతరంలేక అవన్నీ భరిస్తూ ఆమెని ఎలాగో ఒప్పించి అమ్మేశాడు.

అప్పటినుంచి మొదలయ్యాయి సంసారంలో అపశృతులు. చీటికి మాటికి చీదరింపులు, అవహేళనలు ప్రారంభమయ్యాయి. రోజురోజుకి సంసారంపై. విద్యపై. జీవితంపై విరక్తిని కలిగిస్తున్నాయి.

చిత్రను ఎన్నోసార్లు తలచుకున్నాడు- తన ఏకైక సన్నిహితురాలు. ప్రేమపూరిత మనస్విని చిత్రని కలుసుకోవాలి-ఎలా?

అంతలో కాకినాడ టూర్ వెళ్ళాల్సి వచ్చింది ఆఫీస్ తరపున. మధ్యలోనే చిత్ర అమ్మమ్మ వాళ్ళవూరు. విద్యని పుట్టింటికి అత్తగారి వెంట పంపించి. తను బయల్దేరాడు. కాకినాడలో పని చూసుకొని అక్కడ దిగాడు.

## మనసు

పాత్రలోని నీటిలో
చెంబును ముంచి
నీటిలోనికి నొక్కు
అది పైకి రావాలనే యత్నిస్తుంది.
మనసు కూడా అంతే!
బాధల సుళ్ళలో మునగలేక
చేదు అనుభవాల వత్తిడి కలిగినపుడు
అభ్యుదయపు అంచులను
తాకే యత్నం చేస్తుంది.

—వి. సువర్చలారాణి

చిత్ర వాళ్ళ అడ్రసు కనుక్కోవడం పెద్ద కష్టం కాలేదు. వెళ్ళేటప్పటికి చిత్ర బియ్యం ఏరుతోంది గుమ్మంలో.

"చిత్రా!" అని పిలిచాడు.

ఉలిక్కిపడి చూసింది. ఎదురుగా బావ! తన ప్రియతమ బావ!ఆనందంగా లేచింది.

అంతలోనే తన స్థితి. అతని పరిస్థితి గుర్తుకొచ్చాయ్. ముఖంపై కాఠిన్యాన్ని. విసుగునీ మిళితంచేసి "బాగున్నావా!" అంది.

ఆమెలో మార్పుల్ని గమనించాడు. అయిష్టత ఆమె ముఖంలో కనిపించింది.

"ఓ క్షణం బయటికి వస్తావా? పార్కుకి వెళదాం" అన్నాడు. తనను ఆమె కూర్చో అని కూడా అనకపోవడం చాలా బాధ కలిగించింది. అయినా సరిపెట్టుకున్నాడు.

"ఎందుకు?" అంది.

"నీతో మాట్లాడాలి" కోపం దిగమింగుకుంటూ అడిగాడు.

"సారీ! పెళ్ళి కావలసిన దాన్ని. పరాయి మగాడితో తిరగడం చూస్తే ఈ లోకం ఏమనుకుంటుంది?"


"ఓహో! మరి ఇదివరకు ఏమీ అనలేదా ఈ లోకం?"వ్యంగ్యంగా అన్నాడు సత్యం.


"గొడవ పెట్టుకోవడానికా మీరొచ్చింది? ప్లీజ్ వెళ్ళండి.మా తాతయ్యగారు ఇంట్లోనే వున్నారు! వింటే బావుండదు!" అంది.

"హు! అడదానివనిపించావ్! నువ్వే సర్వస్వం అనుకొని నువ్వు హామీ ఇస్తేనేగా ఈ పెళ్ళి చేసుకుంది? ఇప్పుడిలా మారిపోయావ్ ఎందుకని?" నిలదీశాడు అక్కసుగా.

"ఏం! మీ జీవితానికేమయింది. ఆనంధం తాండవిస్తోంది. తండ్రి కూడా కాబోతున్నారు" అంది నవ్వుతూ.

"ఆ!అదే ఆనందం.అదే పరమానందం.





## రంగస్థల నటుడు శ్రీ ఆర్. వి. చలంకు సన్మానం

మద్రాసు తెలుగు నాటక అకాడమీ వారు స్వాతి శంకర్ దాస్ ఆడిటోరియంలో నవంబర్ 26న ప్రవాసాంధ్రుడైనా తెలుగు నాటక రంగానికి మూడు దశాబ్దాలుగా ఎనలేని సేవచేస్తున్న శ్రీ ఆర్. వి. చలంను ఘనంగా సన్మానించారు.

"తన ఉద్యోగరీత్యా ఎక్కడో జంషెడ్‌పూర్‌లో స్థిరపడిపోయారు శ్రీ చలం. తన కుటుంబసభ్యులతోటీ. సాటి ఉద్యోగ మిత్రులతో నాటక ప్రదర్శనలు యిస్తూ ఎన్నో బహుమతులు స్వీకరించారాయన వారు ప్రదర్శించే నాటకాలలో స్త్రీ పాత్రలకు యువతులు లభించకపోవడంతో తన ముగ్గురు కుమార్తెలను కూడా నటింపచేసిన ఆదర్శనాటక ప్రయోక్త చలం." అంటూ చలం రంగస్థల సేవాకృషిని శ్రీ గుమ్మడి. శ్రీ మిక్కిలినేని అభినందించారు.

"జీవితరంగం" చిత్రంలో ఒక పాత్రకు నేను చలం పేరు సూచించారు. ఆయన నటన స్టేజీపై చూసిన తర్వాత నాకా అభిప్రాయం మరింత బలపడింది. కాని కారణాంతరాలవలన ఆ పాత్రవారికి యివ్వలేదు నిర్మాతలు. నేనే నటించాను చివరికి. వారంటే నాకెంతటి అభిమానం. వారి నాటకాలంటే మరింత ఉత్సాహం!" అన్నారు శ్రీ గుమ్మడి. శ్రీ చలం తమకు జరిగిన సన్మానానికి కృతజ్ఞతలు తెలుపుతూ. తమ నాటక రంగ అనుభవాలను గురించి వివరించారు. శ్రీ టి.వి.కె. శాస్త్రి సన్మానపత్రం చదివారు. శ్రీ పి. వి. రమణయ్య రాజా శ్రీ చలం దంపతులకు నూతన వస్త్రాలు బహూకరించారు.

---

నిన్ను నమ్మి, నీ ప్రేమ పొందాలని, నువ్వు చేసుకొమ్మంటే చేసుకుని. నీకోసం. నీ స్నేహంకోసం తాపత్రయ పడుతూ దిగులుతో చాలా లావైపోయాను. చూడు. నిన్ను నమ్ముకున్న పాపానికి!"

"నిన్నేం మోసం చేయలేదు. అందమైన భార్య. సుఖమైన జీవనం. ప్లీజ్. వెళ్ళిపొండి! ఇంకెప్పుడూ నన్ను కలవడానికి ప్రయత్నించకండి!"

"చిత్రా! ప్లీజ్ చిత్రా! నా మాట విను- నాకీ జీవితం వద్దు. అన్నీ వదిలేస్తాను. రా! నువ్వేకావాలి. నువ్వులేకుంటే యీనా బతుకు నా కొద్దు. యిద్దరం కలిసి వెళ్ళిపోదాం చిత్రా.... చిత్రా...." మూసిన తలుపులు దబదబా బాదాడు.

అయినా ఏమీ సమాధానం రాలేదు. ఇరుగు పొరుగు తొంగి చూస్తున్నారు. సిగ్గుతో తలొంచుకొని బాధతో గుండె బరువెక్కగా వెనక్కి తిరిగి వచ్చేశాడు.

విజయవాడ వచ్చి వారమయింది. విద్యకి నొప్పులొస్తుంటే హాస్పిటల్‌కి తీసికెళ్ళారని తమ్ముడు ఆఫీసు నుంచి ఇంటికొచ్చేసరికి చెప్పాడు. హాస్పిటల్‌కి బయల్దేరాడు. అప్పుడే విద్యని ఆపరేషన్ వార్డ్‌లోకి తీసుకెళుతూ ఆమె భర్త కోసం ఎదురుచూస్తున్నారు డాక్టర్లు.

సత్యం రాగానే విషయం చెప్పారు.

"పిండం అడ్డం తిరిగింది. ఆపరేషన్ చేయాలి. తల్లిపొజిషన్ క్రిటికల్. ఆపరేషన్ చేయకపోతే రెండు ప్రాణాలకి ప్రమాదం" అన్నారు.

"త్వరగా చేయండి సార్! ప్లీజ్! ఎంత డబ్బయినా ఇస్తాను. ప్లీజ్ నా విద్యని బతికించండి!" అని భర్త అంటాడని ఆశగా అతని కళ్ళల్లోకి చూసింది విద్య.

ఉహూ! అదేం అనలేదు! "మీ యిష్టం!" నిర్లిప్తంగా అని ఫారంమీద సంతకం చేశాడు. విద్య దగ్గరగా వెళ్ళి తలపై చేయి వేశాడు.

అంత బాధలోను విద్యలో పౌరుషం పైకుబికింది. పట్టుదల రాజ్యమేలింది. "చేయి తీయండి! డాక్టర్-ప్లీజ్ నన్ను తీసుకెళ్ళండి!" అంది ఖచ్చితంగా.

ఆమె ప్రవర్తనకి విస్తుపోయారు అక్కడ వున్న తల్లిదండ్రులూ, డాక్టర్లూ. "ఓకే!" అంటూ ఆమెని లోపలికి తీసికెళ్ళారు.

దూరంగా ఓ బల్లపై కూర్చుని. కళ్ళు మూసుకున్నాడు సత్యం. కాలం కదుల్తోంది. ఆపరేషన్ జరుగుతోంది. సత్యం హృదయం నలుగుతోంది. చిత్రపై అసహ్యం పెరుగుతోంది. విద్యపై కోపం రెట్టింపయింది. ఆడవాళ్ళంటే అసహ్యం. ఈ లోకమంటే అసహ్యం. ఆఖరికి బ్రతుకంటే అసహ్యం— అలా.... అలా.... అన్నిటిపై అసహ్యం కలుగుతూండగా నర్సు వచ్చి "లోనికి వెళ్ళండి. డాక్టర్ పిలుస్తున్నారు" అని చెప్పింది.

రూమ్‌లోకి వెళ్ళగానే బెడ్‌పై ముసుగు పూర్తిగా కప్పి వున్న విద్యని చూశాడు. కళ్ళలో బాధ వెల్లువయింది— కన్నీళ్ళయి పొంగింది.

విద్యమీద ప్రేమతో కాదు. చిత్రపై ప్రేమతో కాదు— తన జీవితం ఇలా నట్టేట ముంచిన ఇద్దరి ఆడాళ్ళ అహంకారంతో తను ఎలా మిగిలిందీ తల్చుకున్న కొద్దీ—

అంతలో డాక్టర్ల సానుభూతి. 'సారీ'ల పరంపరలని దాటుకుంటూ "క్యార్...... క్యార్" మంటున్న పసివాని కంఠం.

అటువేపు కదిలాడు సత్యం. తనకే కాదు ఈ పసికందుకీ అన్యాయం జరిగింది. విద్య ఈ పసివాడ్ని నట్టేట ముంచింది. నెమ్మదిగా ఆ బిడ్డనితాకి ఆ స్పర్శలో మాధుర్యంఅనుభవించి కళ్ళుకూడా తెరవని ఆ పసిబిడ్డ. తనని తాకింది ఎవరో కూడ తెలియని ఆ పసిబిడ్డ ఏడుపు ఆపి. చెవులు రిక్కించడం చూసి సత్యం ఆనందంగా నవ్వుకున్నాడు.

ఇక తనకి ఎవరితో పనిలేదు. ఏ ఆడదాన్నీ నమ్ముకోనవసరం లేదు. "తన బిడ్డ....తన బిడ్డ...." అనే గర్వం అతని జీవితంపై ఆశని కలిగించింది.

హాయిగా నవ్వుకుని. చిన్నగా ముద్దాడి. అక్కడికి వచ్చిన అత్తమామలకి దారి ఇచ్చి పక్కకి వచ్చేశాడు. ●